మక్కజొన్న పంటను పరిశీలిస్తున్న గంట రాములు, నాయకులు

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

- మాజీ జడ్పీటీసీ గంట రాములు యాదవ్

ఓదెల, మార్చి 24: ఆకాల వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని మాజీ జడ్పీటీసీ, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గంట రాములు యాదవ్ కోరారు. గోపరపల్లిలో వర్షానికి నష్టపోయిన మక్కజొన్న, వరి పంటలను సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా రాములు యాదవ్ మాట్లాడారు. రైతులు ఎవరు అధైర్య పడవద్దని కోరారు. పంట నష్టంపై కలెక్టర్ వెంటనే సర్వే జరిపించి రైతులకు న్యాయం చేయాలన్నారు. ఇక్కవ బీఆర్ఎస్ నాయకులు మద్దెనవేని రవి, కాశవేని నరేశ్, తుంగాని తిరుపతి, చుక్క మధు, గొర్రె సాయిలు, రాజిరెడ్డి, శంకర్, నర్సయ్య, రాజయ్య, శ్రీనివాస్, ఆంజనేయులు, ఓదెలు, తిరుపతి, మొండయ్య తదితరులు పాల్గొన్నారు.

గుర్తింపు సంఘంతో స్ట్రక్చర్ సమావేశం

యైటింక్లయిన్ కాలనీ, మార్చి 24 : సింగరేణి గుర్తింపు సంఘం ఏఐటీయూసీతో ఆర్జీ-2 యాజమాన్యం సోమవారం స్ట్రక్చర్ సమావేశం నిర్వహించినది. ఏరియా ఇంచార్జీ జీఎం ఎం.రాముడు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో గుర్తింపు సంఘం ప్రతినిధులు డివిజన్‌లోని పలు సమస్యలను దృష్టికి తీసుకెళ్లారు. సీహెచ్‌పీలో ప్లేడేలను పెంచాలని, సీహెచ్‌పీ ఫేస్-2లో పీవేబిల్లు ఆపరేటర్‌కు యాక్టింగు ఇవ్వాలని కోరారు. గతంలో మాదిరిగా డయల్ యువర్ జీఎం, మీట్ యువర్ జీఎం నిర్వహించాలని, పోతన కాలనీలో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని కోరారు. గుర్తింపు సంఘం నాయకులు జీ రవీందర్, రాజారత్నం, శ్యాంసన్, సాంబశివరావు, రవికుమార్, మహేందర్, అధికారులు అనిల్ కుమార్, మురళీకృష్ణ, ధనుంజయ్, ఎర్రన్న, నర్సింహరావు, సంతోష్ కుమార్‌లు పాల్గొన్నారు.

రాజకీయ కక్షతోనే గోదారిని ఎండబెట్టిన్రు

కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న కోరుకంటి చందర్

- రేవంత్‌రెడ్డి ప్రజలకు క్షమాపణ చెప్పాలి
- వెంటనే ప్రాజెక్టును నింపి, రాష్ట్రానికి నీరందించాలి
- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్
- రేవంత్ రెడ్డి బిష్టిబొమ్మ దహనం
- కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

పెద్దపల్లి, మార్చి 24 (నమస్తే తెలంగాణ) : కాళేశ్వరం ప్రాజెక్టు కూలిందనేది పూర్తిగా అబద్ధమని, రాజకీయ కక్షతో కావాలనే ప్రాజెక్టును ఎండబెట్టారని బీఆర్ఎస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలోని ప్రధాన చౌరస్తాలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. అంతకు ముందు బీఆర్ఎస్ పాలనలో తెలంగాణను కాళేశ్వరం జలాలతో సస్యశ్యామలం చేసిన అపర భగీరథుడు కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా చందర్ మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టుతో రామగుండం, మంథని, మంచిర్యాల, చెన్నూరు గోదావరి తీరం నాడు నిండుకుండలా ఉండేదని, కానీ కాంగ్రెస్ రాజకీయ కక్షతో ప్రాజెక్టును ఖాళీ చేసిందని దుయ్యబట్టారు. గోదావరిని ఎండబెట్టి రైతుల కన్నీళ్లకు కారణమైన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై ప్రజలు తిరగబడే సమయం ఆసన్నమైందని, వెంటనే ఆయన వారికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. గోదావరిని తిరిగి నిండు కుండలా నింపి రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయాలన్నారు. లేదంటే ఒక్క రామగుండంలోనే కాదని రాష్ట్రంలోని గ్రామ గ్రామాన రేవంత్‌రెడ్డి దిష్టి బొమ్మలను ప్రజలు దహనం చేసే రోజులు ముందుంటాయన్నారు. ఇక్కడ బీఆర్ఎస్ నాయకుడు కౌశిక్ హరి, లక్ష్మీనగర్ శాఖ అధ్యక్షుడు నూతి తిరుతపతి, మాజీ కార్పొరేటర్లు, నాయకులు కృష్ణవేణి, రాకం వేణు, నారాయణదాస్ మారుతి, చింటు, శ్రావణ్, మెతుకు దేవరాజు, అచ్చ వేణు, సట్టు శ్రీనివాస్, కిరణ్‌జీ, గాదరి విజయ, స్వప్న పాల్గొన్నారు.

రియల్ మాఫియా చంపేస్తామని బెదిరిస్తున్నది!

- హైకోర్టు న్యాయవాది ఇనుముల సత్యనారాయణ

మంథని, మార్చి 24: ప్రభుత్వ భూములను ఆక్రమించిన వారికి వ్యతిరేకంగా హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేసిన తనను రియల్ మాఫియా చంపేస్తామని బెదిరింపులకు గురి చేస్తున్నదని హైకోర్టు న్యాయవాది, మంథని మేజర్ గ్రామ పంచాయతీ మాజీ ఉప సర్పంచ్ ఇనుముల సత్యనారాయణ ఆరోపించారు. మంథని ప్రెస్ క్లబ్‌లో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. భూములపై కేసులు వేసిన నాగవెల్లి రాజలింగ మూర్తి మాదిరిగానే తాను కూడా గతంలో కోట్లాది రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూములను ఆక్రమించుకున్న వారిపై హైకోర్టులో దాఖలు చేసిన ప్రజా ప్రయోజనాల వాజ్యం ఇంకా పెండింగ్‌లో ఉందన్నారు. ఆ భూములను డెవలప్ కోసం తీసుకున్న కొంత మంది రియల్ ఎస్టేట్ మాఫియా వ్యక్తుల వల్ల తనకు ప్రాణభయం ఉందని, దీనిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. గత ఆరు నెలలుగా జరుగుతున్న వేధింపులు, మానసిక క్షోభతో తన తండ్రి గత నెలలో ఆకస్మికంగా మృతి చెందాడని, తండ్రిని కోల్పోయిన బాధలో తానుంటే ఇటీవల దారుణ హత్యకు గురైన భూపాలపల్లికి చెందిన నాగవెల్లి రాజలింగమూర్తి లాగానే తనను కూడా చంపేస్తామని బెదిరింపులకు గురి చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సోషల్ మీడియాలో ట్రోల్స్ చేస్తూ, పోస్టింగ్స్ పెడుతూ, కామెంట్స్ రాస్తున్నారని తెలిపారు. వ్యక్తిగత జీవితంతో పాటు తాను ప్రాక్టీస్ చేస్తున్న న్యాయవాది వృత్తిపై, తన కుటుంబ సభ్యులపై అనేక మార్లు పరోక్షంగా పోస్టింగ్స్ చేస్తున్నారని చెప్పారు.

రైతులకు పరిహారం అందజేయాలి

పెద్దపల్లి టౌన్, మార్చి24: పెద్దపల్లి నియోజవర్గంలో ఈరోల 21న కురిసిన అకాల వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు సీఎం రేవంత్‌రెడ్డిని కోరారు. సోమవారం హైదరాబాద్‌లోని సీఎం క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. పెద్దపల్లి నియోజవర్గంలోని పంటలు నష్టపోయిన వారి జాబితాను సీఎంకు అందజేశారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారులతో పంట నష్టం సర్వే ప్రాథమిక అంచనా వేశామని తెలిపారు. బాధిత రైతులకు పరిహారం అందించాలని కోరారు.

సమస్యలు పరిష్కరించాలి

పెద్దపల్లి, మార్చి 24:ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిశీలించి సమస్యలను పరిష్కరించాలని అదనపు కలెక్టర్ దాసరి వేణు అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ప్రజావాణిలో పలు సమస్యలపై దరఖాస్తులు అందాయని, సంబంధిత శాఖలకు బదిలీ చేశామని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

ఉద్యోగోన్నతితో బాధ్యత పెరుగుతుంది

ఫర్టిలైజర్‌సిటీ, మార్చి 24: పోలీసు శాఖలో ఉద్యోగోన్నతితో బాధ్యత మరింత పెరుగుతుందని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పేర్కొన్నారు. కమిషనరేట్ పరిధిలో హెడ్ కానిస్టేబుళ్లుగా పనిచేస్తూ ఏఎస్ఐలుగా ఉద్యోగోన్నతి పొందిన పలువురు అధికారులకు కమిషనరేట్ కార్యాలయంలో సీపీ ఉద్యోగోన్నతి స్టార్లు అలంకరించి అభినందించారు. ఇక్కడ అడిషనల్ డీసీపీ అడ్మిన్ రాజు, స్పెషల్ బ్రాంచీ ఏసీపీ రాఘవేంద్రరావు, పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు బోర్లకుంట్ల పోచలింగం ఉన్నారు.

నంది మేడారం విండో సమావేశం

ధర్మారం,మార్చి24: నంది మేడారంలో సోమవారం సింగిల్ విండో సర్వసభ్య సమావేశం చైర్మన్ ముత్యాల బలరాంరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. పలు అంశాలపై చర్చించారు. గత ఏడాది విండోలో లావాదేలు,జమ,ఖర్చుల గురించి చర్చించారు. వచ్చే ఆర్థిక సంవత్సరం బడ్జెట్‌ను ఈ సందర్భంగా ఆమోదించారు.ఈ సమావేశంలో విండో వైస్ చైర్మన్ సామంతుల రాజమల్లు,డైరెక్టర్లు భారత స్వామి,ఇస్లావత్ రూపా నాయక్, దీటి శ్రీనివాస్, మోర కొమురయ్య,పాలమాకుల తిరుపతి రెడ్డి,తమ్మడవేని రాజయ్య, సీఈవో రాసూరి మల్లేశం,సిబ్బంది పాల్గొన్నారు.

సృజనాత్మకతను పెంపొందించుకోవాలి

యైటింక్లయిన్ కాలనీ, మార్చి 24 : వీడియో అండ్ ఫొటోగ్రాఫర్లు సృజనాత్మకను పెంపొందించుకోవాలని ఆర్జీ-2 ఏరియా ఎస్ఓటుజీఎం ఎం. రాముడు అన్నారు. సోమవారం అబ్దుల్ కలాం క్రీడా మైదానంలో ఫొటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ స్నేహపూర్వక క్రికెట్ పోటీలను ప్రారంభించి మాట్లాడారు. ఒకే రంగంలో ఉండే వ్యక్తుల మధ్య స్నేహపూర్వకమైన పోటీతత్వం ఉండాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు విజయ్, కోశాధికారి సతీష్, అసోసియేషన్ సభ్యులు ఎరవెల్లి గోపాల్‌రావు, రావ కంటి నవీన్, రావూఫ్, నూతి రాజు, శ్రీనివాస్‌గౌడ్, గూడెల్లి తిరుపతి, అనిల్, చంద్రమౌళి తదితరలు పాల్గొన్నారు.

చిరుతల రామాయణం నాటక ప్రదర్శన

పెద్దపల్లి రూరల్, మార్చి 24: గ్రామాల్లో చిరుతల రామాయణం నాటక ప్రదర్శనకు ఆదరణ లభిస్తున్నది. కాపులపల్లిలో ఈ నెల 19న ప్రారంభమైన చిరుతల రామాయణం సోమవారం సీతారాముల పట్టాభిషేకంతో ముగిసింది. గ్రామానికి చెందిన పలువురు రామాయణంలోని వివిధ పాత్రలను ప్రజల కళ్లకు కట్టినట్లుగా ప్రదర్శించారు. చివరి రోజు సీతారాముల పట్టాభిషేకం ఘట్టం ప్రదరిర్శంచారు. గ్రామస్తులు ఒడిబియ్యం పోసి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో గ్రామానికి చెందిన పలువురు మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సామూహిక మరుగుదొడ్లకు మార్కింగ్

పెద్దపల్లి రూరల్, మార్చి 24: దేవునిపల్లిలోని శ్రీ లక్ష్మీనృసింహస్వామి దేవాలయం ఆవరణలో కమ్యూనిటీ టాయిలెట్స్‌కు ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీవో ఎండీఫయాజ్‌అలీ మార్కింగ్ చేసి పనులను ప్రారంభించారు. రూ. 2 లక్షలతో నిర్మాణం చేట్టనున్న సామూహిక మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టనున్నారు. కార్యక్రమంలో ఎంపీవో ఎండీ ఫయాజ్ అలీ, ఏపీవో రమేశ్ బాబు, జేఈ రాజయ్య, టెక్నికల్ అసిస్టెంట్ దివ్య, గ్రామపంచాయతీ కార్యదర్శి ఆవుల అఖిల యాదవ్‌లతో పాటు పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

గోశాలకు గాయత్రి విద్యార్థుల విరాళం

పెద్దపల్లి కమాన్, మార్చి 24 : పెద్దపల్లి గాయత్రి విద్యానికేతన్ విద్యార్థులు బొమ్మకల్‌లోని కామధేను గో విజ్ఞాన కేంద్రం (గోశాల)కు రూ. 25వేల విరాళాన్ని అందజేసినట్లు విద్యాసంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ తెలిపారు. క్షేత్రపర్యటనలో భాగంగా సోమవారం విద్యార్థులు గో విజ్ఞాన కేంద్రాన్ని సందర్శించి గోవుల సంరక్షణ, పోషణ గురించి నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ఇటీవల గో సంరక్షణ కోసం గాయత్రి విద్యానికేతన్ విద్యార్థులు సేకరించిన విరాళాన్ని చెక్కు రూపంలో గోశాల నిర్వాహకుడు పుల్లూరి రామారావుకు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల సేవా గుణాన్ని చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్, కరస్పాండెంట్ అల్లెంకి రజనీ, గోశాల నిర్వాహకులు అభినందించారు.

పెట్రోల్ బంక్ సీజ్

కాళ్వశ్రీరాంపూర్, మార్చి24: కాళ్వశ్రీరాంపూర్ లో లైసెన్స్ లేకుండా నడుపుతున్న భార్గవి పెట్రోల్ బంక్‌ను సీజ్ చేస్తున్నట్లు జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి రాజేందర్ తెలిపారు. కాళ్వశ్రీరాంపూర్‌లో సోమవారం భార్గవి సర్వీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసి, లైసెన్స్ లేని కారణంగా సీజ్ చేస్తున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ భార్గవి సర్వీస్ స్టేషన్ యజమాని (వి. రమేశ్) ఫారం బీ లైసెన్స్ లేకుండానే వ్యాపారం చేస్తున్నట్లు గుర్తించి సీజ్ చేశామన్నారు.పెట్రోల్ బంక్ లో రూ. 20,37,248 విలువ ఉన్న 9992 లీటర్ల పెట్రోల్, 10,022 లీటర్ల డీజిల్ కూడా సీజ్ చేస్తున్నట్లు తెలిపారు. తనిఖీల్లో డీటీ లు సంతోష్‌సింగ్ ఠాకూర్, రవీందర్ అధికారులు ఉన్నారు.

ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శన

కాళ్వశ్రీరాంపూర్, మార్చి24: ఇప్పలపల్లి లో క్రీసెంట్ పాఠశాలలో సోమవారం వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు 73 రకాల ఎగ్జిబిట్స్ తయారు చేశారు. సైన్స్ పట్ల ఆశక్తిని పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఉపయోగకరంగా ఉంటాయని కరస్పాండెంట్ సయ్యద్ ఆయాజ్ తెలిపారు. ఆటోమేటిక్ ఇరిగేషన్ సిస్టమ్, కిడ్నీ,లంగ్స్ తదితర అంశాలపై ప్రదర్శించిన ఎగ్జిబిట్లు ఆకట్టుకున్నాయి. సీఈవో జమీరోద్దీన్, ప్రిన్సిపాల్ నసీర్, వైస్ ప్రిన్సిపాల్ జాఫర్, ఇంచార్జ్ ఫర్హనా, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-330667-All
EAPCET NEET
ONLINE CRASH COURSE
30 days @ Rs 8888/-
TEST SERIES
5 Grand Tests @ 888/-
50% Discount Today
Call: 8645 322 633
Jatadhara Ed Tech
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

డ్యాన్స్ చేస్తున్న విద్యార్థినులు

అట్టహాసంగా అల్ఫోర్స్ లో 'సమ్మోహనం'

సుల్తానాబాద్, మార్చి 24: సుల్తానాబాద్‌లోని అల్ఫోర్స్ పాఠశాలలో సోమవారం సమ్మోహనం పేరిట నిర్వహించిన వార్షికోత్సవాన్ని అట్టహాసంగా నిర్వహించారు. ఈ సదరు విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యా వ్యవస్థ లో సమూల మార్పులు తీసుకొస్తూ భవిష్యత్తులో మరిన్ని అద్భుతాలు సృష్టిస్తామని అన్నారు. పోటీ ఏదైనా ఆల్ఫోర్స్ విద్యార్థులే ముందుంటున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో సందడి చేశారు. వివిధ పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య, ఏఎంసీ చైర్మన్ ప్రకాష్ రావు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఎస్అండ్‌డీ సెక్షన్‌లో ఎండ తీవ్రతపై అవగాహన

యైటింక్లయిన్ కాలనీ, మార్చి 24 :ఆర్జీ-2 ఏరియాలోని ఓసీపీ-3 ప్రాజెక్టు ఎస్అండ్‌డీ సెక్షన్‌లో వేసవి ఎండ తీవ్రతకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై డాక్టర్ పద్మ కార్మికులకు అవగాహన కల్పించారు. సోమవారం ప్రాజెక్టు ఆవరణలోని సెక్షన్‌లో వడదెబ్బ నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు. ఎక్కువగా నీరు శాతం ఉండే పండ్లను తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్షన్ ఇంచార్జీ జనార్దన్, ఎస్ఈ శ్యాంసుందర్, కార్మిక నాయకుడు శ్యాంసన్, రాజాసాగర్ పాల్గొన్నారు.

మేజిక్ హరికి ఉగాది పురస్కారం

కోల్‌సిటీ, మార్చి 24: గోదావరిఖనికి చెందిన ప్రముఖ ఇంద్రజాలికుడు, సింగరేణి ఉద్యోగి మేజిక్ హరిని ఉగాది పురస్కారం వరించింది. శ్రీ విశ్వవసు నామ తెలుగు సంవత్సరాది ఉగాది పురస్కరించుకొని గోదావరిఖని మార్కండేయ కాలనీలోని ఓ ఫంక్షన్ హాలులో బిట్ బిట్ డాన్స్ అకాడమీ, దేవ కళాబృందం సంయుక్త ఆధ్వర్యంలో పలు రంగాలలో విశిష్ట సేవలందించిన పలువురికి ఉగాది పురస్కారాలు ప్రదానం చేశారు. కోలిండియాలో సింగరేణి తరపున ఎన్నో ఇంద్రజాల ప్రదర్శనలు ఇస్తూ వస్తున్న మేజిక్ హరి ప్రతిభను గుర్తించి ఉత్తమ మెజీషియన్ అవార్డుతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మేకల శ్రీధర్, కొమ్ము కుమార్, సీనియర్ జర్నలిస్టు జబ్బార్ ఖాన్, నిర్వాహకులు తుమ్మల విజయ్, పులిపాక దేవేందర్, ప్రశాంత్, దాసరి రామస్వామి, జబర్దస్త్ ఫేమ్ వర్షిణి, యూట్యూబ్ నటి సీతామహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. కాగా, చిన్నారుల నృత్యప్రదర్శనలు, మెజీషియన్ శశి ఇంద్రజాల ప్రదర్శన ఆకట్టుకుంది.

అవార్డు గ్రహీతకు సన్మానం

పెద్దపల్లి, మార్చి 24: ఆవిష్కర్తగా జాతీయ స్థాయి సంస్థ నుంచి అవార్డు పొందిన రైతు ఎర్రం మల్లారెడ్డిని అదనపు కలెక్టర్ దాసరి వేణు అభినందించారు. సోమవారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్‌ను ఆవిష్కర్త అవార్డు పొందిన ఎర్రం మల్లారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు మల్లారెడ్డిని అభినందించి, ఆధునిక పద్ధతులను ఇతర రైతుల కూడా పాటించి అధిక దిగబడులు సాధించాలన్నారు. పెద్దపల్లి మండలం కాసులపల్లి గ్రామానికి చెందిన మల్లారెడ్డి డ్రమ్ సీడర్ పద్ధతితో విత్తనాలు జల్లడం, ఇతర ఆధునిక పద్ధతులను పాటించి అత్యధికంగా వరి దిగుబడులు సాధించిన నేపథ్యంలో న్యూఢిల్లీకి చెందిన ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చర్ రీసెర్చ్ సంస్థ ఇన్నోవేటర్ ఫార్మర్‌గా ఎంపిక చేసి అవార్డు అందుకున్నారని డీఏవో దోమ ఆదిరెడ్డి ఈ సందర్భంగా తెలిపారు. ఇక్కడ డీఎంవో పీ ప్రవీణ్‌రెడ్డి ఉన్నారు.

రైతు మల్లారెడ్డిని సన్మానిస్తున్న అదనపు కలెక్టర్, అధికారులు

SBI
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
ACB శాఖ- 20433, మంథని, పెద్దపల్లి జిల్లా-505 184.
స్వాధీనతా ప్రకటన
రూల్ 8(1) మరియు (2) క్రింద (స్థిరాస్తి కొరకు)
దిగువ సంతకందారు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ADB మంథని శాఖ-20433, మంథని** అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3 మరియు చట్టంలోని సెక్షన్ 13(2)తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి రుణగ్రహీత మరియు హామీదారుకు 20-01-2025 **తేదీగల డిమాండ్ నోటీసు** జారీ చేసి, సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా నోటీసులో తెలిపిన మొత్తం 20-01-2025 నాటికి **రూ. 9,89,439/- (తొమ్మిది లక్షల ఎనభై తొమ్మిది వేల నాలుగు వందల ముప్పై, తొమ్మిది రూపాయలు మాత్రమే) + వడ్డీ & వ్యయాలను** తిరిగి చెల్లించవలసిందిగా కోరుతున్నారు.
రుణగ్రహీత: మెసర్స్ సాయి కృష్ణ ఏజెన్సీస్, యజమాని: శ్రీ ముప్పిడి శ్రీనివాస్, తండ్రి: రాజమల్లు, ఇంటి నెం. 1-31/1, పుట్టపాక, మంథని-505 184, **సెల్ నెం. 9494721632, అకౌంట్ నెం. 38994261142.**
రుణగ్రహీత సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం కావడంచేత సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదువబడే చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (4) క్రింద ఆతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ సంతకందారు దిగువ వివరించబడిన ఆస్తిని **19-03-2025**న స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత/హామీదారుకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా నోటీసు ఇవ్వడమైనది.
సదరు ఆస్తితో ఏవిధమైన లావాదేవీ నిర్వహించరాదని మరియు సదరు ఆస్తితో నిర్వహించబడు ఏవేని లావాదేవీలు 19-03-2025 నాటికి **రూ. 10,03,895/- (పది లక్షల మూడు వేల ఎనిమిది వందల తొంభై ఐదు రూపాయలు మాత్రమే) +** ఏవైనా తదుపరిగా చెల్లించిన మొత్తాన్ని తగ్గించుకుని దానిపై వడ్డీ & వ్యయాలను కలిపి సదరు మొత్తం కొరకు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ADB శాఖ-20433, మంథని** యొక్క చార్జ్‌కు లోబడి ఉంటాయని ప్రత్యేకించి రుణగ్రహీతను/హామీదారును మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలంగా హెచ్చరించడమైనది.
సిక్యూర్డ్ ఆస్తులను విడిపించుకునేందుకు లభించే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లో నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతను కోరడమైనది.
స్థిరాస్తి వివరణ
రిజిస్ట్రర్డ్ సేల్‌డీడ్ డాక్యుమెంట్ నెం. 3622012, తేది: 09-01-2012 ప్రకారం శ్రీ గూడ శ్రీనివాస్, తండ్రి: రాజమల్లు పేరున గల పెద్దపల్లి జిల్లా, మంథని మండలం, పుట్టపాక గ్రామం, బన్లాప్‌కు సమీపాన గల, సర్వే నెం. 6/ఎ మరియు 6/బిలో 968 చ.గజాలకు సమానమైన 0.08 గుంటల మొత్తం విస్తీర్ణం, 585.81 చ.అ. ప్లింత్ ఏరియాతో ఇం.నెం. 1-3/1 కలిగిన ఆస్తి యావత్తు. **సరిహద్దులు:** ఉత్తరం: చందుపట్ల వెంకట్రామ్ రెడ్డి వ్యవసాయ భూమి, దక్షిణం: 100 అ.వెడల్పు రోడ్, తూర్పు: ఎండి భాసుమియా మరియు లాల్ మియా వ్యవసాయ భూమి, పడమర: చట్టపల్లి మల్లయ్య వ్యవసాయ భూమి.
ప్రదేశం: మంథని, తేది: 19-03-2025. సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా.

క్షయవ్యాధిపై అవగాహన

ఫర్టిలైజర్‌సిటీ, మార్చి 24: గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం క్షయవ్యాధిపై అవగాహన కార్యక్రమం జరిగింది. మెడికల్ కళాశాల మైక్రో బయోలజీ ప్రొఫెసర్ డాక్టర్ ఓబులేశ్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జై కిషన్ ఓఝూలు అతిథులుగా పాల్గొని విద్యార్థులు క్షయవ్యాధిపట్ల అవగాహన కల్పించారు. ఇక్కడ కళాశాల జంతుశాస్త్ర విభాగధిపతి డాక్టర్ కిరణ్మయి, మెడికల్ సోషల్ వర్కర్ రవీందర్, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ సవిత, శారద, ఆంజనేయులు, నరేశ్, అజయ్‌కుమార్, ఉషారాణి ఉన్నారు.

ఆశ కార్యకర్తల ముందస్తు అరెస్ట్

ధర్మారం : పోలీసుల అదుపులో ఆశ కార్యకర్తలు

ధర్మారం,మార్చి24:తమ డిమాండ్ల పరిష్కారం కోసం హైదరాబాద్ వెళ్లేందుకు సిద్ధమైన ఆశ కార్యకర్తలను మండల కేంద్రంలో ముందస్తుగా పోలీసులు అరెస్ట్ చేశారు. ఆశ వర్కర్లకు ఫిక్స్‌డ్ వేతనం రూ.18 వేలు ఇస్తామని అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని నెరవేర్చకపోవడంతో సీఐటీయూ ఆందోళనకు పిలుపునిచ్చింది. దీంతో పోలీससులు ఆశ కార్యకర్తలను ఎక్కడికక్కడ అడ్డుకొని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వారిని వ్యక్తిగత పూచీకత్తుపై విడుదల చేశారు.

జూలపల్లి, మార్చి 24: మండలంలోని ఆశ కార్యకర్తలను ఎస్ఐ సనత్‌కుమార్ ఆధ్వర్యంలో అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. వారు హైదరాబాద్ వెళ్లకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారు.

ముత్తారం, మార్చి 24: మండలంలోని ఆశ కార్యకర్తలు హైదరాబాద్‌కు వెళ్లకుండా పోలీసులు ఉదయమే వారిని ఎక్కడికక్కడ అరెస్టు చేశారు. తమ డిమాండ్ల సాధనకు నిరసన తెలిపేందుకు వెళ్లకుండా అడ్డుకోడం సరికాదన్నారు.

ఆశ వర్కర్ల అరెస్టు దుర్మార్గం

పెద్దపల్లి టౌన్, మార్చి24:తెలంగాణలోని ఆశ కార్యకర్తల డిమాండ్ల సాధనకు చలో హైదరాబాద్‌కు తరులుతున్న ఆశ కార్యకర్తలను రామగిరి, ధర్మరాం మండలాల్లో పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్యని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి జ్యోతి ఆరోపించారు.

స్క్రాప్ కుంభకోణం నిగ్గు తేల్చండి